క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

వరదయ్యపాళెం: మండల కేంద్రంలోని ఆర్ఆర్ కల్యాణ మండపంలో గురువారం జరిగే 'మళ్లీ జగనే ఎందుకు కావాలి' కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరుకానున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ



విద్యార్థులు పుష్కల్, సంజనతో హెచ్ఎం

బుచ్చినాయుడుకండ్రిగ: రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని బుచ్చినాయుడుకండ్రిగ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, పీడీలు కిషోర్‌కుమార్, మస్తాన్ తెలిపారు. 9వ తరగతి విద్యార్థులు పుష్కల్, సంజనలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ నెల 2వ తేదీ గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 పోటీల్లో పుష్కల్, సంజన తృతీయ స్థానంలో నిలవడం ఆనందంగా ఉందని తెలిపారు.

అనారోగ్యంలోనూ ఆసరాగా..



చెన్నైలో అరుణాచలానికి పెన్షన్ అందిస్తున్న వలంటీర్

నారాయణవనం: వైఎస్సార్ పెన్షన్ కానుక కొండంత ఆసరాను ఇచ్చిందని చెన్నై ఈఎస్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరమగ్గ కార్మికుడు అరుణాచలం అన్నారు. నారాయణవనం మండలానికి చెందిన అరుణాచలం తీవ్ర అనారోగ్యంతో రెండు వారాల క్రితం చెన్నై ఈఎస్ఐ ఆస్పత్రిలో చేరాడు. బుధవారం ఉదయం తన సొంత ఖర్చులతో వలంటీర్ కాంచన చెన్నైకి వెళ్లింది. కేకే నగర్‌లోని కార్మిక బీమా ఆస్పత్రిలో అరుణాచలంకు పెన్షన్ కానుకను అందించారు. దీనిపై అరుణాచలం హర్షం వ్యక్తం చేశాడు. వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి కల్చరల్: తిరుమల పాపవినాశంలో వ్యాపారుస్తులపై దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పాపవినాశం లైసెన్స్ వ్యాపారుల సంఘం నాయకులు సుబ్రమణ్యం ,బాబు, ప్రకాష్, ప్రభ ఒక ప్రకటనలో కోరారు. తిరుమలలో పుట్టి పెరిగిన 37 మంది శ్రీవారిని నమ్ముకుని తిరుమల అటవీ ప్రాంతమైన పాపవినాశనంలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నట్టు తెలిపారు. అటవీశాఖ అధికారులు తమకు జీవనోపాధి కోసం గత ఆగస్టు 14న లైసెన్సులు మంజూరు చేశారని పేర్కొన్నారు. కొంత కాలం క్రితం డ్యామ్ పనుల కోసం వచ్చిన రాధాకృష్ణ అనే వ్యక్తి కొంతమంది బయటివారితో పరిచయాలు పెంచుకుని ఎలాంటి అనుమతులు, లైసెన్సులు లేకుండా తమిళనాడులోని బాణావరం, కంచి, చెన్నై నుంచి సుమారు 200 మంది షికారీలను తీసుకొచ్చి వ్యాపారాలు చేయిస్తున్నాడని ఆరోపించారు. వారి నుంచి రోజుకు రూ.300లు చొప్పున వసూలు చేస్తున్నాడని వాపోయారు.

సంక్షేమ పాలన జగనన్నకే సాధ్యం

- అందుకే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం
- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



పిచ్చాటూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 2024లో మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం మండలంలోని చెందురాజుకండ్రిగలో 'ఏపీకి జగనే ఎందుకు సీఎం కావాలి' కార్యక్రమం ద్వారా మండలంలోని వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ.. రాష్ట్రంలో పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ఏదో రకంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. 2024 ఎన్నికల తరువాత కూడా కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ప్రజలు ఆశీర్వదించాలన్నారు. సంక్షేమంతో పాటు ప్రతి మండలంలో గ్రామ సచివాలయాలు, రైతుభరోసా, హెల్త్ క్లినిక్, బల్క్‌మిల్క్ సెంటర్‌లు తదితర అభివృద్ధి జరగడం కళ్లెదుటే చూస్తున్నామన్నారు. పిల్లలు చదువుకోవడానికి నాడు-నేడు పథకం ద్వారా కార్పొరేట్ స్థాయి వసతులతో పాఠశాలలు అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. బైజూస్ కంటెంట్‌తో విద్య, నాణ్యమైన ఆహారం, విద్యాసామగ్రి అందిస్తున్నామన్నారు. ఆస్పత్రులను అభివృద్ధి చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవ్వతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీ ఇంటి తలుపు తట్టి పింఛన్లు పంపిణీ చేసిన ఘనత జగనన్నదేనని అన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, గృహసారథులకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ మండల అధ్యక్షునిగా నియమితులైన వెంకటచలపతిరాజును ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అందరికీ పరిచయం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు విష్ణుప్రియ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రమేష్ రాజు, సుబ్రమణ్యం రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, రామగిరి ఆలయ చైర్మన్ వెంకటేశులు, సర్పంచ్‌లు కిరణ్‌కుమార్, అన్నాదురై, రాజగోపాల్‌రెడ్డి, సుమతి, ఎంపీటీసీ సభ్యులు శోభన్, బేబి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

నాగలాపురం: మండల కేంద్రంలోని వ్యాపార సంఘం కల్యాణ మండపంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని నమ్మిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా స్థానికంగా ప్రజలకు సేవ చేస్తున్నారని తెలిపారు. ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. పేదలకు మంచి జరగాలంటే మరోసారి ఆయన్ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సింధూశ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి, పార్టీ మండల కన్వీనర్ అపరంజిరాజు, సర్పంచ్ చిన్నదొరై, జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్ మొదలియార్, వైస్ సర్పంచ్ సునిత, నాయకులు చిరంజీవి, ధనరాజ్, ప్రకాష్, దేశన్ పాల్గొన్నారు

ప్రజారోగ్యమే జగనన్న ధ్యేయం





వృద్ధుడికి కళ్లజోడు తొడుగుతున్న పవిత్రారెడ్డి, మహిళకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

శ్రీకాళహస్తి: ప్రజారోగ్యమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి మండలం బీవీపురంలో ఆమె ప్రారంభించారు. ప్రజలకు ఎలాంటి వైద్యసేవలు అందిస్తున్నారో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం గృహసారథులు, ఏఎన్ఎంలు, వలంటీర్లు సమన్వయంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ భానుమూర్తియాదవ్, సర్పంచ్ చంద్రబాబుయాదవ్, సురేంద్రయాదవ్, నాగభూషణయాదవ్, చెంచయ్యయాదవ్, శ్రీనివాసులురెడ్డి, మల్లి, రమేష్‌యాదవ్, మునిరయ్యయాదవ్ పాల్గొన్నారు.

డ్రగ్స్ డీలర్ల అసోసియేషన్ ఎన్నిక



అభినందనలు తెలుపుతున్న డీలర్లు

శ్రీకాళహస్తి: సీమాంధ్ర డ్రగ్స్ డీలర్స్ అసోసియేషన్ ఎన్నికలు తిరుపతిలో బుధవారం జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీ రత్నం, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా శ్రీకాళహస్తి పట్టణంలోని నంద మెడికల్స్ అధినేత నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమను ఎన్నుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

ఘనంగా ప్రపంచ జంతు దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

శ్రీకాళహస్తి: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రపంచ జంతు దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ దీనదయాల్ మాట్లాడుతూ.. జంతువులు అనాదిగా మానవునికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతోందన్నారు. అలాంటి జంతువులను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఐక్యూ కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి గాబ్రియేల్ మాట్లాడుతూ.. ఈ ఏడాది జంతు దినోత్సవ థీమ్ అయిన బిగ్ ఆర్‌స్మాల్ లవ్ దెమ్ ఆల్ గురించి వివరించారు. ఈ ప్రకృతిలో ప్రతి జీవి అవసరమని మానవ ప్రమేయం వల్ల జీవ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. జువాలజీ అధ్యాపకురాలు శైలజ మాట్లాడుతూ.. అడవులను సంరక్షించం వల్ల జీవ వైవిధ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు వైష్ణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో అన్నప్రసాదం ప్రారంభం



అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున రోగులు, వారి కుటుంబ సభ్యులకు అన్నప్రసాదాల పంపిణీ కార్యక్రమాన్ని పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆస్పత్రిలో రోగులు, వారికి సహాయంగా వచ్చే వారు ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రోజూ సుమారు 100 మందికి అన్నప్రసాదం వితరణ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పాలకమండలి సభ్యులు జయశ్యామ్, చింతామణి పాండు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



విద్యార్థిని సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ

నారాయణవనం: జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఎంపీడీఓ కార్యాలయాన్ని, ఈశ్వరయానాది కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన ప్రభాకర్‌రెడ్డికి మండలంలోని అభివృద్ధి పనులపై కార్యాలయ ఏఓ గుణశేఖర్ వివరించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలోని అరణ్యంకండ్రిగ పంచాయతీ ఈశ్వరయానాది కాలనీ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను వివిధ పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి సమాధాన్ని రాబట్టారు. జగనన్న గోరుముద్ద అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని మెనూ మేరకు అందివ్వాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో నత్తనడకన సాగుతున్న నాడు-నేడు పనులపై అసహనం వ్యక్తం చేశారు. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రతి ఇంటా ఆనందమే



స్వాగతం పలుకుతున్న మహిళలు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



రేణిగుంటలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లివిరుస్తోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం రేణిగుంట పట్టణం బుగ్గవీధి, మిరియాల బాబా వీధి, గుంటకట్ట వీధి, అన్నదాన సత్రం వీధి, సాయిబాబా గుడి వీధుల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఆయనకు పార్టీ నాయకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి నవరత్న పథకాల లబ్ధిపై ఆరా తీశారు. ప్రతి గడపలో ఆయన్ను సాదరంగా ఆహ్వానించి జగనన్న పాలనలో పథకాలు నేరుగా ఇంటికే చేరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటా ఆయనకు మహిళలు చిరునవ్వుతో ఆహ్వానించి కర్పూర హారతులు పట్టారు. ఎవరికైనా సాంకేతిక కారణాల వల్ల నవరత్న పథకాలు అందకుంటే వాటన్నింటినీ త్వరలోనే ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన శైలి నిన్నటి కంటే ఈ రోజు మెరుగ్గా ఉండటాన్ని అభివృద్ధిగా భావించి దేశంలో మరే రాష్ట్రంలో అమలు కానన్ని సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందిస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అంతరంగం తగ్గిందన్నారు. రాష్ట్రంలో పేదల అభ్యున్నతే లక్ష్యంగా సాగుతున్న పాలనకు ప్రజలు నిండు మనస్సుతో మద్దతు పలకాలన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగారి రమేష్, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచ్ నగేషం, ఉప సర్పంచ్ ఇర్వాన్, ఎంపీటీసీ సభ్యులు ధనంజయరెడ్డి, వెంకటసుబ్బమ్మ, సుందరమూర్తి, శ్రావణి, ఈశ్వరి, నాయకులు జువ్వల దయాకర్‌రెడ్డి, మన్యం శ్రీనివాసులురెడ్డి, యోగేశ్వరరెడ్డి, ప్రభాకర్, రసూల్, ఖదీర్, ఇరానీ ఖాదర్, జగన్, రఫీవుల్లా, షబ్బీర్ అహ్మద్, రిజ్వాన్, మల్లిరెడ్డి, రాజేష్, జాన్‌బాబు పాల్గొన్నారు.

కూలి రూ.272 వచ్చేలా పనులు



ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్

ఏర్పేడు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని అంజిమేడు పంచాయతీలో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. కూలీల మస్టర్లు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. నీటి గుంతలతో భూగర్భజలాలు పెరుగుతాయని తెలిపారు. గ్రామాల్లో పనులు కల్పించడంద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయన్నారు. ప్రతిరోజు కూలి రూ.272 వచ్చేలా కొలతలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో పేదలకు పనులు కల్పించడంలో తిరుపతి జిల్లా ప్రథమస్థానంలో ఉందన్నారు. గ్రామాల్లో విరివిరిగా కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. ఏపీఓ దేవరి, జేఈ బాలాజీరావు, సాంకేతిక సహాయకులు మనోహర్, రవీంద్రుడు ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



చెంచురాజుకండ్రిగలో రైతు భరోసా మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఎమ్మెల్యే ఆదిమూలం
- చెంచురాజుకండ్రిగలో ఆర్‌బీకే, హెల్త్ క్లీనిక్‌లు ప్రారంభం
- కౌలు రైతులకు రైతు భరోసా చెక్కు పంపిణీ



చెంచురాజుకండ్రిగలో వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న ఆదిమూలం

పిచ్చాటూరు: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం మండలంలోని రామాపురం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి సమస్య ఉన్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. తొలిరోజు శిబిరంలో ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ పవన్‌కుమార్, జనరల్ సర్జన్ జగదీష్, గైనకాలజిస్టు సునీత, వైద్యులు పవిత్ర, గాయత్రి సచివాలయం పరిధిలోని రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు మంపిణీ చేశారు. అక్కడే శిశుసంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించి, గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు.

ఆర్‌బీకే, హెల్త్‌క్లీనిక్ ప్రారంభం

మండలంలోని చెంచురాజుకండ్రిగలో రూ.24 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం , రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కౌలు రైతులకు రూ.3.84 లక్షల రైతు భరోసా మెగా చెక్కుతో పాటు ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుసూదన్ రావు, వైద్యాధికారి గాయత్రి, వ్యవసాయ శాఖ ఏడీ సుబ్రమణ్యం, ఏఓ సంజీవ రెడ్డి, పీఆర్ డీఈఈ మధుసూధన్ రావు, జెడ్పీటీసీ సభ్యురాలు విష్ణుప్రియ, సర్పంచ్‌లు సుమతి, అన్నాదురై, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, బేబి, శోభన్, కిరణ్‌కుమార్, రాజగోపాల్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటచలపతిరాజు, కేవీభాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. ప్రజల ఆరోగ్యానికి రక్ష



వరదయ్యపాళెం: జగనన్న ఆరోగ్య సురక్షకు హాజరైన స్థానికులు



కేవీబీపురం: కోటమంగాపురంలో మందులు అందజేత

వరదయ్యపాళెం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి రక్ష అని జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం వరదయ్యపాళెం సచివాలయం-2కు సంబంధించి స్థానిక హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. 372 మంది ఓపీ నమోదు చేసుకుని వైద్య సేవలు పొందారు. ఇందులో 44 మందికి కంటి వెలుగు ద్వారా కళ్లద్దాలను అందజేశారు. వైద్యాధికారులు ద్వైత, వంశీకృష్ణారెడ్డి, మహాలక్ష్మి, మోహన్‌రంగ, ఉదయ్‌కుమార్, పార్టీ నాయకులు నాయుడు దయాకర్‌రెడ్డి, చిన్నా, వైస్ ఎంపీపీ పద్మావతి, సర్పంచ్ జ్యోతి పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం

నాగలాపురం: మండలంలోని నందనం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సింధూ, ఎంపీడీఓ వీకేంఎం బాబు, సర్పంచ్‌లు చిన్నదొరై, ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అపరంజిరాజు, మండల జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్ పాల్గొన్నారు.

కేవీబీపురంలో 250 మందికి పరీక్షలు

కేవీబీపురం: మండలంలోని కోటమంగాపురం గ్రామంలో జరిగిన శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఎంపీడీఓ రామచంద్ర, తహసీల్దార్ శ్రీదేవి, సర్పంచ్ తిరుపాల్‌యాదవ్, పార్టీ నాయకులు గవర్ల కృష్ణయ్య, నందకుమార్, లాలుబాబుయాదవ్ పాల్గొన్నారు.

బీఎన్‌కండ్రిగలో 444 మందికి సేవలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కంచనపుత్తూరు సచివాలయంలో 444 మందికి వైద్య సేవలు అందించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి మాధవి ఆధ్వర్యంలో వైద్యులు రాజేష్, రేణుకాదేవి, రజినీకుమారి, దివాకర్ వైద్య పరీక్షలు చేశారు. వృద్ధులకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయనున్నారు. గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ, సర్పంచ్ స్వప్న పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

సత్యవేడు: ప్రజారోగ్యమే లక్ష్యంగా ×జగనన్న ఆరోగ్య సురక్ష® కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ వి.ప్రతిమ, జెడ్పీటీసీ, జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పి.విజయలక్ష్మి అన్నారు. పుదుకుప్పం, ఆంబాకం, మదనంజేరి, పేరడం, సీతారాంపేట, తొండుకుల్లి గ్రామాల పరిధిలో నిర్వహించిన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. డాక్టర్లు ప్రవల్లిక, సంధ్య, గుణశేఖర్, అనిత 305 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 60 మందికి కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కె. రవి, ఎంపీటీసీ సభ్యుడు శరవనన్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సుశీల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



నాగలాపురంలో..




బుచ్చినాయుడుకండ్రిగ: కంచనపుత్తూరులో వైద్య పరీక్షలు



సత్యవేడు: పుదుకుప్పంలో..

ముక్కంటి ఆలయానికి వెండి గిన్నె వితరణ



వెండి గిన్నె విరాళంగా అందజేస్తున్న దాత

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి హైదరాబాద్‌కు చెందిన వీఎస్‌బీ రామమూర్తి కుటుంబ సభ్యులు రూ.60 వేలు విలువైన వెండి గిన్నెను వితరణగా అందజేశారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దాతలకు స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

కిడ్నాప్ కేసులో నిందితుడికి రిమాండ్

తిరుపతి లీగల్: బాలుడి కిడ్నాప్ కేసులో తిరుపతి రూరల్ మండలం అవిలాలకు చెందిన పి.సుధాకర్‌కు ఈ నెల 18వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పల్లపోలు కోటేశ్వరరావు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 3వ తేదీ అర్ధరాత్రి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రిజర్వేషన్ కౌంటర్ వద్ద చెన్నైకి చెందిన ఆర్.చంద్రశేఖర్ కుమారుడు మురుగన్(2) కిడ్నాప్‌నకు గురయ్యాడు. ఈస్ట్ పోలీసులు కేసు దర్యాప్తు చేసి నిందితుడు సుధాకర్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.